# నవ్వలేక నవ్వితే...

రచన: "శ్రీ కేశ్"

"హహహాఁ...హాఁ...హాఁ..."

"ఆఁ...నేను నవ్వుతున్నాను, నేను నవ్వుతున్నాను...కానీ నా నవ్వు నాకు వినిపించడం లేదే? గుండెలు అవిసేలా, బండలు పగిలేలా నవ్వుతున్నాను. కాని, నా నవ్వు వినిపించడం లేదే? నాకు చెముడా? లేదు - నాకు చెముడు లేదు. ఈ లోకం బాహాటంగ హేళనగ నవ్వుతుంటే నాకెందుకు వినొస్తుంది. నో...నో... నేను చెముడును కాను అబ్బా...నే...ను... చెము...డు...'' పూర్తిగా అనుకోక ముందే మత్తుగా కన్నులు మూసాడు శంకర్.

ఇంజక్షన్ పూర్తి చేసి "మిష్టర్ చంద్రశేఖర్ రియల్లీ ఇటీస్ ఎ సర్‌ప్రైజ్, నేను ఇన్నేళ్ళు ఎన్నో కేసులు స్టడీ చేసాను. బట్ ఇలాంటి కేసు మాత్రం చూడలేదు. ఎందుకంటే వారి వారి మాటలు, ప్రవర్తనను బట్టినేను వారి మానసికతను తెయసుకోగలను. కాని ఇతనికి మాటలు రావు. అతనిలో అతనే ఏదో సంఘర్షణకు లోనవుతున్నాడు. ఎవరైన నవ్వితే లేక అతన్నే ఎవరైన నవ్వుతో పలుకరిస్తే ఉద్రేకంతో పిచ్చివానిలా ప్రవర్తిస్తాడు. సో ఐ మస్ట్ నో ఎబౌట్ హిమ్, అదర్‌వైజ్ ఐ కాంట్ డూ వెల్.'' అన్నాడు డాక్టర్ వినోయ్.

"ఎస్ డాక్టర్ ఎస్. యు ఆర్ కరెక్ట్. అతనిలో అంత సంఘర్షణకు అనేక కారణాలున్నాయి యునో డాక్టర్ నవ్వులు ఎన్నో రకాలుగా ఉంటాయి. మీరు అర్థం చేసుకోలేని నవ్వులకు నేను అర్థం చేసుకోగలను. అఫ్‌కోర్స్ ఇట్ ఈజ్ మై స్కిల్ అండ్, అండ్ సో హి ఈజ్ మై క్లోజ్ ఫ్రెండ్. ఆల్‌రైట్. అతను అందరిలాగే చిన్నపుడు బాగా నవ్వేవాడు. ఎంతో అందంగా ఎవరైన నవ్వుతే నవ్వేవాడు. ఎవరైనా ఏడిస్తేఅర్థంగాక బిక్క మొహం వేసేవాడు. మళ్ళీ ఎవరైన, దగ్గరికి చేరి పలుకరిస్తే చాలు. బోసినోటితో నవ్వుతుంటే నక్షత్రాలు రాలుతున్నాయా, అయ్యో క్రింద రాలుతున్నాయే అనుకుంటు దోసిలితో పట్టేవారు.''

"కాని డాక్టర్ నిర్మలమైన ఆనవ్వు రాను రాను మారిపోయింది, విధి అతని నవ్వులో విషాన్ని నింపింది. డాక్టర్ అతను ఎంత బాగా పాడేవాడో తెలుసా...నాకు తెలుసు అతను పాడుతుంటే తన్మయులై వింటుండే వారు.''

"ఒరేయ్ సినిమాలోనికి వెళ్ళి పాడరా'' అంటే వెదవ సినిమాలు ఎందుకురా. "నా కళను నేను డబ్బుకు అమ్ముకోనురా'' అని అంటుండే వాడు. అదే డాక్టర్ ఆ ఆశయుకు అతనికి, అతని భార్యకు మధ్య అగాధం సృష్టించింది. "ఆమె అతన్ని, అతని పాటలువిని ఎంతో ప్రేమించింది, మధ్య తరగతిలో నుంచొచ్చిన ఆమె, అతని పాటల ద్వారా సినిమా ఫీల్డులో ప్రవేశించి తరువాత ఎంతో డబ్బు సంపాదించి కార్లల్లో, భవనాల్లో ఉండాలి. తనను చూసి అందరు అసూయ చెందాలి'' అని రంగురంగుల కలలు కనేది. కాని ఆమె ఆశ అడియాసే అయింది. అతనికి ఆమె కలలన్ని వివరిస్తే- "ఎందుకు డార్లింగ్ ఆ ఆశలు నేను నీకు ఏం తక్కువ చేస్తున్నానని'' అని సున్నితంగ త్రోసి పుచ్చాడు.

"కాని ఆమె అందుకు ఒప్పుకోలేదు. అతన్ని సినిమాఫీల్డులో ప్రవేశింపచేయడానికి ఎన్నో పాట్లు పడ్డది. ముందుముందు ఎన్నో సుఖాలను అనుభవిస్తాను కదా, అని ఆశపడి. అందుకు ఆఖరికి ఆమె శీలాన్ని కూడా కోల్పోయింది. కాని..."

"అతనికి ఈ విషయం తెలిసింది. మొదట ఒప్పుకున్నా, అతని భార్య సినిమా ఫీల్డువాళ్ళతో తిరుగుతుంటే అతను మందలించాడు."

"ఆమె దాన్ని తోసిపుచ్చుతు" ఏంటి డియర్, ఇట్ ఈజ్ ఎ సింపుల్ థింగ్. అరిగిపోతామా, తరిగిపోతామా" అంటు సునాయసనంగ తీసివేసింది."

"ఆమె ప్రవర్తనకు విసిగిపోయాడు. ఆ వాతావరణంలో ఇముడలేక వెళ్ళొచ్చాడు. ఆమెకు కొన్ని పిక్చర్లలో చాన్సులొచ్చాయి. అతనికి డైవోర్సు ఇచ్చింది. అందుకు కారణం తన భర్త అసమర్థతే అని, అతను తనను సుఖపెట్ట లేకపోయాడు అని చెప్పింది. ఊరుపేరు మార్చుకొని ఉరిలోకి పరుగెత్తింది.

ఆసమయంలో అంటే ఆమె డైవోర్సుకు గల కారణం చెప్పినపుడు తనలోతానే నవ్వుకున్నాడు. ఆ నవ్వుకు తాను పసివాడిగా నున్నపుడు నవ్వివ నవ్వుకు ఎంతో తేడా ఉంది. నాకు బాగా గుర్తుంది, ఎంతో నిర్లిప్తంగ ఉంది. ఆ నవ్వుకూడ కొన్ని నాళ్ళకు మాయమైంది. ఒక పెద్ద యాక్సిడెంట్‌లో వన్ ఆఫ్ ది బిగ్ యాక్సిడెంట్ అందులో అతలు మాటకోల్పోయాడు. అది విన్నపుడు అతను బిగ్గరగా నవ్వాడు. అతని నవ్వు అతనికే వినరాక మళ్ళి నవ్వుతూ వెర్రిగ ఏడ్చాడు. ఆ ఏడ్పుకూడ వినరాగ్గ మళ్ళీ నవ్వాడు.

"నవ్వుతో కూడుకున్న ఏడుపు. ఏడ్పుతో కూడుకున్న ఆ నవ్వు ఎంతో వింతగా అనిపించింది"

ఆఫ్టర్ దట్ అతను అతని జీవన వృతి కొరకు ఎన్నో చోట్ల తిరిగాడు. కాని ఎందరో అతనికన్న ఎక్కువ అర్హతలున్న వారికే గతిలేని రోజుల్లో ఇక ఇతని సంగతి చెప్పాలా? నిరాశతో తిరిగాడు, చలనం లేక రాయిలా మారాడు.

పిచ్చివాడిలా మారిన అతని ఆకారాన్ని చూసి దారిలో వెళ్ళేవాళ్ళు పిచ్చి వాడేమోననుకొని చిల్లర డబ్బులు పెట్టారు. వాటిని చూస్తు మరి పిచ్చిగా నవ్వాడు. కాని ఆ నవ్వులేమి వినిపించలేదు.

మళ్ళిమళ్ళి నవ్వుకున్నాడు. ఆనవ్వుకు అతని ముఖం మరీ వింతగా మారింది. అతన్ని చూసి కొందరు జాలిపడ్డారు. వారిని చూసి తను బాధతో విలపించాడు. కొందరు నవ్వుకున్నారు. వారిని చూసి తునూ నవ్వుకున్నాడు.

ఒకనాడు త్రోవతో ఒక అందమైన ఓజంట నవ్వుతు వెల్తుంటే వాళ్ళనే చూస్తు అనుసరించాడు. మధ్యలో వాళ్ళు విడిపోయారు. ఆమె ఇంకో వ్యక్తి మధ్యదారిలో కలిస్తే-కంపెనీగా అతనితో వెల్తున్నది. ఎందుకో వారు బిగ్గరగా నవ్వుకున్నారు. యస్ యట్ దట్ టైమ్ శంకర్ మరీ పిచ్చివాడిలా వెళ్ళి ఆమె గొంతు రులిమాడు. అడ్డుకున్న అతన్ని విపరీతంగ గాయపర్చాడు. తత్ఫలితంగా ఆమె చనిపోయింది.

దెన్, మీకంతా తెలిసిందే-అతన్ని ఈ జైల్లోకి తీసుకరావడం "నేనే జైలర్‌ను కావడం దురదృష్టం" అంటు నిట్టుర్చాడు.

అతనితో పాటే డాక్టర్ వినోయ్ నిట్టూర్పు విడుస్తు అడగులేస్తు కదిలాడు.